తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
26 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు



గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలి-ఠాకూర్ గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ప్రతిఇంటి ఆవరణ, ప్రతికాలనీలో సాంప్రదాయంగా జరుపుకునే తెలంగాణ సాంస్కృతిక పండుగ బతుకమ్మ వేడుకల్లో మహిళలు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ పాడుతూ ఎమ్మెల్యే దంపతులు తెలంగాణ సంప్రదాయాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ 'బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగ' అని..ఈ పండుగ ద్వారా మహిళల సృజనాత్మకత, ఐక్యత, ఆచారాలు ప్రతిఫలిస్తాయన్నారు. ప్రభుత్వం పక్షాన బతుకమ్మ పండుగలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరపడం గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబురాలను మరింత అందంగా తీర్చిదిద్దారు.

## గ్రూపు-వన్‌కు ఎంపికైన శివశంకర్ వరప్రసాద్..



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక శారదానగర్‌కు చెందిన తుంగపిండి శివశంకర్ వరప్రసాద్ గ్రూపు-1కు ఎంపికయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన ఫలితాల్లో శివశంకర్ వరప్రసాద్ 448 ర్యాంక్ సాధించారు. అసిస్టెంట్ ట్రెజరర్‌గా ఎంపికవడం విశేషం.శివశంకర్ వరప్రసాద్ విద్యాభ్యాసం 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు సెంటినరికాలనీలోని వాణి సెకండరీ పాఠశాలలో, 6 నుంచి 8వ తరగతి వరకు ఎన్టీపీసీలోని సచ్‌దేవా పాఠశాలలో, 9 నుంచి 10వరకు హైదరాబాద్ హైటెక్ స్కూల్, ఇంటర్మీడియెట్ కరీంనగర్‌లోని అల్ఫోర్స్ కళాశాలలో, ఇంటిగ్రేటెడ్ డిగ్రీ 2017-2022 వరకు సెంట్రల్ యూనివర్సిటీలో చదివారు. 2024లో గ్రూపు-1 ఎగ్జామ్ రాసి 448 ర్యాంక్ సాధించారు. శివశంకర్ వరప్రసాద్ తండ్రి సింగరేణి ఎంప్లాయి, సీనియర్ జర్నలిస్ట్ తుంగపిండి ఆనంద్ కుమారుడు శివశంకర్ వరప్రసాద్.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి, సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలోని దుర్గామాతను దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి,ఆలయ నిర్వాహకులు మనోహార్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ తల్లి యొక్క ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలు పై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, మహేందర్, డాక్టర్ సతీష్, అరుణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబించే పూల పండుగ బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలను జడ్జి దుర్గం గణేశ్ ప్రారంభించారు. మహిళా న్యాయవాదులు. కోర్టు మహిళా సిబ్బంది పూలతో ఆకర్షణీయమైన బతుకమ్మలు వివిధ రూపాలలో తయారుచేసి బతుకమ్మలతో ఆడుతూ పాడారు.ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ పూలతో దేవుళ్లను పూజించే సంస్కృతి తో తెలంగాణ ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను పూజిస్తారని అన్నారు. మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య,ఏజీపీ దూడం ఆంజనేయులు, న్యాయవాదు ఆవుల లక్ష్మీరాజం,భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాదూరి ఆంజనేయులు, పదాల శ్రీరాములు, ఆకారపు సరోత్తం రెడ్డి, ఓడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవునూరి సత్యనారాయణ, స్నేహ, సువర్ణ, సుష్మ, సుజాత, ఫర్హానా, భారతి, హారిక, మౌనిక, మహిళలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ

- పేదింటి ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ సర్కార్
- పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- పెద్దపల్లి శాసనసభ్యులు.చింతకుంట విజయరమణరావు

పెద్దపల్లి,సెప్టెంబర్ 25(జనంసాక్షి) : జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను జూలపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 49 మంది లబ్ధిదారులకు రూ.49 లక్షల 05 వేల 684 రూపాయల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు.చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు పుల్లూరి వేణుగోపాల్ రావు, గండు సంజీవ్, జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింహా యాదవ్, లోక జలపతి రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, బండి స్వామి, ఈర్ల స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25 (జనం సాక్షి) :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ గురువారం సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసీల్దార్లతో ఎస్.ఐ.ఆర్ అమలు కోసం చేపడుతున్న కసరత్తు, ముందస్తు సన్నద్ధతపై సమీక్ష జరిపారు. 2002 ఓటరు జాబితాతో కొత్త ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించాలని తహసీల్దార్లకు సూచించారు. తప్పిదాలకు తావు లేకుండా

మిగతా 7లో

### శర వేగంగా కొనసాగుతున్న

## ఆలయ పనులు

- ముందస్తుగా పలు భవనాలు కూల్చివేత
- 24 గుంటల ఆలయం 4 ఎకరాల్లో విస్తరణ
- నూతన నిర్మాణం జరుగనున్న ఆలయం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (జనంసాక్షి)** వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారించడంతో రాజన్న ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ

మిగతా 6లో



# కంభంపాటి శ్రీనివాస్ చూపు సజీవం



**జమ్మికుంట,సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**:తాను మరణించిన తన కండ్లు మరొకరికి చూపు ను ఇవ్వాలని అతని కోరిక మేరకు జమ్మికుంట పట్టణానికి చెందిన కంభంపాటి శ్రీనివాస్ ఆదర్శప్రాయుడని అభినందించారు సదాసయ్య ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి. బుధవారం శ్రీనివాస్ట 52ఊగుండెపోటుతో మృతి చెందారు. శ్రీనివాస్ మృతి విషయాన్ని అతని సమీప బంధువు అయిత రాధాకృష్ణ, గర్రెపల్లి వెంకటేశ్వర్లు సమాచారం మేరకు వారి కుటుంబ సభ్యులను మచ్చగిరి నరహరి జిల్లా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు నేత్రదానంపై వారి కుటుంబసభ్యులకు అవగాహన కల్పించడంతో కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించినారు.సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో,వరంగల్ ఎల్వి ప్రసాద్ టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ పంపించారు.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కంభంపాటి శ్రీనివాస్ భార్య కంభంపాటి భవాని, కుమారులు నీరజ్, యశ్వంత లకు సదాశాయ ఫౌండేషన్ సభ్యులు అభినందన పత్రం అందించారు.ఈ నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులకు డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు,చిదురాల శ్రీనివాస్, ముత్యాల జగదీశ్వర్. చిటికేసి శివానందయ్య, వంగల రమేష్, అశోక్ లు,సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు జిల్లా అధ్యక్షుడు నరహరి,లగిశెట్టి బంధు మిత్రులు అభినందనలు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం



**వేములవాడ (జనంసాక్షి):** వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3.వ వార్డు అయ్యోరూపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అంగన్వాడి టీచర్ కన్నం బుజ్జమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహార ప్రాముఖ్యతపై వివరించారు.5 సంవత్సరంలోపు పిల్లలను బరువు తీయడం 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకి ఫ్రీ విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయమ్మ అంజామ్మ,గర్భిణీ స్త్రీలు , చిన్నపిల్లల తల్లులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ మాట్లాడుతూ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఇచ్చిన అంత్యోదయ మరియు ఏకాత్మక మానవ వాదం అనే నినాదాల స్ఫూర్తితో బీజేపీ పని చేస్తుందని, సమాజంలో చిట్టచివరనున్న వ్యక్తి జీవితాల్లో కూడా వెలుగులు ఉదయించాలనే సంకల్పంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వారి ఆశయ సాధనకు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొట్టే రామచంద్రం .జింక వెంకటి.ముష్ఠం శ్రీనివాస్ గౌడ్ .చింతల పార్శ్వారములు. దుర్గం తిరుపతి.కడార్ల వికాస్.కసర్ల మల్లేశం.బెండ శ్రీనివాస్. బోయిని నర్సయ్య.పొన్నం మహేష్ .లంబ వేణు,అంకమల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహా చండీ యాగాన్ని నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజక వర్గం పరిధిలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి అమ్మవారి మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసి అనంతరం గ్రామ ప్రజలతో కలిసి గణపతి హెూమం, నవగ్రాహా హెూమం,మహా చండీ యాగాన్ని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. లోక మాత అయినటువంటి శ్రీ దుర్గా మాత ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని,సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో జీవించాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక దిగుబడులు రావాలని కోరుకున్నట్టు తెలిపారు,అనంతరం వేద పండితులచి ఆశీర్వచనం తీసుకున్నారు.

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించాలి

## హున్స సహకార మహాజన సభ




**బోధన్, సెప్టెంబర్ 22 ( జనంసాక్షి ) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరంకు 20వేల రూపాయలు చొప్పున నష్ట పరివారం అందించాలని అలాగే ప్రభుత్వం ప్రకటించిన విధంగా వరికి బోనస్ అందించాలని గురువారం జరిగిన సాలూర మండలం హున్స సహకార సంఘం మహాజన సభలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. నేడు జరిగిన మహాజన సభ సహకార సంఘం అధ్యక్షులు మందర్న రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మేరకు సంఘ కార్యదర్శి హన్మంత్ రావు ఆర్థిక సంవత్సరం 2024-25 నకు సంభందించిన జమ ఖర్చులను చదివి వినిపించగా సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు. హున్సా, ఖాజాపూర్, మందర్న గ్రామాల పరిధిలో వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20000/- చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, .రబి (2024-25)వరి పంటకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రూ.500/- ను కచ్చితంగా రైతులకు చెల్లించాలని, సంఘం ద్వారా వడ్లు మరియు సోయా పంటల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని, వడ్ల కొనుగోలు ఐకేపీ ద్వారా కాకుండా కేవలం హున్సా సొసైటీ ద్వారా మాత్రమే జరుపుటకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని, మందర్న గ్రామంలో 250 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం చేపట్టాలని, సంఘ కార్యదర్శి హన్మంత్ రావు బదిలీ ఆదేశాలను నిలిపివేయాలని సంఘ సభ్యులు తీర్మానించారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25 (జనం సాక్షి) :** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో టీఎన్జీఓ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. దాండియా, కోలాటాలతో బతుకమ్మ సంబురానికి వన్నె చేకూర్చారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఈ ఉత్సవాల్లో టీఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

**బోధన్, సెప్టెంబర్ 25 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని ఎంపీఆర్ బిజెపి కార్యాలయంలో గురువారం జన సంఘ వ్యవస్థాపకులు శ్రీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమంను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత బోధన్ పట్టణంలోని గంజ్ లో 57వ బూత్ లో వడ్డీమోహన్ రెడ్డి చేతుల మీదుగా మొక్కలు నాటారు. అనంతరం దుర్గామాతను దర్శించుకొని పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, మాజీ కౌన్సిలర్ గొడుగు ధర్మపురి, కొలిపాక బాలరాజు, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, హన్మండ్లు చారి, బీజేవైఎం మోర్చా అధ్యక్షులు కలిగోట్ కృష్ణ, పడాల తదితరులు పాల్గొన్నారు.



# ఎడపల్లిలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



**ఎడపల్లి, సెప్టెంబర్ 25 ( జనంసాక్షి ) :** భారతీయ జన్ సంఘ్ పూర్వ అధ్యక్షులు, గొప్ప మానవతావాది,సంఘ సంస్కర్త శ్రీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఎడపల్లి మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం వద్ద బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచంధర్ (అన్నసేట్) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు మోస్రా సాయి కుమార్, మండల కోశాధికారి అనిరుద్ గౌడ్, బూత్ అధ్యక్షులు మరాఠ వీరేందర్, కట్క%శీ% సుధాకర్, కట్క%శీ% అరుణ్, ఒడ్డపల్లి శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇంచార్జ్ బర్దిపూర్ ప్రణయ్, ప్యాట గంగాధర్, లక్ష్మణ్ గౌడ్, శివ చైతన్య, ద్యాకం సాయరెడ్డి,దేరాడి నగేష్, నర్సింగ్, శశికుమార్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సహకార సంఘం కార్యదర్శి బదిలీ నిలిపివేయాలి

## సంగం మహాజన సభలో తీర్మానం

**బోధన్, సెప్టెంబర్ 25 ( జనంసాక్షి ) :** సంగం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి అశోక్ కుమార్ బదిలీని నిలిపి వేయలని గౌరవ సభ్యులు మహాజన సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గురువారం బోధన్ మండలం సంగం మహాజన సభ సమావేశం పర్సన్ ఇన్చార్జి అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డివిజనల్ అసిస్టెంట్ రిజిస్టర్ రవీందర్ హాజరై ప్రసంగించారు. అలాగే సహకార సంఘం కార్యదర్శి అశోక్ కుమార్ జమ ఖర్చులను సభ్యులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి కె. అశోక్ కుమార్, గ్రామస్తులు అబ్బరెడ్డి, ముత్తరెడ్డి, వెంకటరెడ్డి, హనుమంతు, సంఘ సభ్యులు, గ్రామ ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

# దమ్మ్ముంటే గృహజ్యోతి పథకాన్ని బిజెపి రాష్ట్రాలలో అమలు చేయాలి

## కెసిఆర్ పాలనలో అవినీతికి పెద్దపీఠ

## బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**బోధన్, సెప్టెంబర్ 25 ( జనంసాక్షి ) :** పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించే గృహజ్యోతి పథకాన్ని దమ్మ్ముంటే బిజెపి పాలించే రాష్ట్రాలలో అమలు చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. గత పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ అవినీతికి పెద్దపీఠ వేసి రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచాడని ఎమ్మెల్యే ఆరోపించారు. గురువారం బోధన్ పట్టణ శివారులోని జర్నలిస్టు కాలనీ వద్ద రెండు కోట్ల 21లక్షలతో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ ఉపకేంద్రానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో బోధన్ పట్టణానికి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని ప్రజలకు నీ, గాలి తర్వాత అవసరమైనది విద్యుత్ ను నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ మేరకు మొదటగా బోధన్ పట్టణంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ ఆచన్ పల్లి జర్నలిస్టు కాలనీలో ఆవశ్యకతను గుర్తించి మంజూరు చేయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 200 యూనిట్లు గృహ విద్యుత్తుకు ఉచితంగా గృహజ్యోతి పథకాన్ని అందించడం జరుగుతుందన్నారు. అలాగే బోధన్ నియోజకవర్గంలో జాడీ జమాల్ పూర్, సాలూర మండలం, నవీపేట మండలం హనుమాన్ ఫారంలో మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వందల పోల్స్ ట్రాన్స్ఫార్మర్స్ నీటిలో మునిగిపోయిన గాని విద్యుత్ అధికారులు ఉద్యోగులు కార్మికులు త్వరితగతిన విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం అభినందనీయమన్నారు. విద్యుత్తు కార్మికులు ఆర్మీలో అయితే ఏ విధంగా సైనికులు పనిచేస్తున్నారు విద్యుత్ కార్మికులు కూడా అదేవిధంగా పనిచేశారన్నారు. కొత్తగా నిర్మించబోయే విద్యుత్ ఉపకేంద్రాన్ని మూడు నెలల్లో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఎస్ఈ రాపల్లి రవీందర్, డీఈ బోధన్ మమ్మద్ ముక్తార్, డిఈ కన్స్ట్రక్షన్ వెంకటరమణ, ఏడీఈ కన్స్ట్రక్షన్ తోట రాజశేఖర్, ఏడిఈ నగేష్ కుమార్ ఏఈ సుమిత, టౌన్ ఏఈ కృష్ణ జాదవ్, తహశీల్దార్ విఠల్, టీపీసీసీ డెలికేట్ గంగాశంకర్, శరత్ రెడ్డి, పులి శ్రీనివాస్, పాషా, దామోదర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పంచ పరివర్తన ద్వారానే హిందూ సమాజ పరివర్తన సాధ్యం



**రాయికల్ సెప్టెంబర్ 25 (జనం సాక్షి):**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రామాజీపేట్ శాఖ ఆధ్వర్యంలో శతజయంతి సందర్భంగా గురువారం గ్రామంలో గల రెడ్డీస్ పంక్షన్ హాల్ ఘనంగా విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిలేని ఎర్రరెడ్డి మాట్లాడుతూ హిందువులందరు ఐక్యంగా ఉండి పార్టీలకు అతీతంగా సనాతన ధర్మ పరిరక్షణకు పాటుపడాలనీ, ఆర్.ఎస్.ఎస్ లేకుంటే ప్రస్తుతం మనము మన దేశమే లేదని, సంఘం దేశంలో ఎన్నో సేవా కార్య క్రమాలు చేస్తోందని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు మాట్లాడుతూ సంఘం నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తుందని, అటువంటి మహోన్నత జాతీయవాద వ్యక్తుల ద్వారా, దేశభక్తి కలిగిన పరిపాలకుల ద్వారా దేశం అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిర్మితమౌతుందనీ, విశ్వగురు స్థానం వైపు అడుగులు వేస్తుందని, దేశ పరమవైభవ స్థితి సాధనే ధ్యేయమని అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం, మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం పలు రకాల విభాగాలతో సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని అన్నారు. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు “పంచ పరివర్తన' కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు. అసురుల మీద దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, చరిత్రలో ఎప్పుడైతే అధర్మం విస్తరిస్తుందో అప్పుడు మహానుభావులు అవతరిస్తారని, అదే క్రమంలో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపన చేసి దేశంలో ధర్మ ప్రతిష్టాపనకు నాంది పలికారని వివరించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ స్వయం సేవకులు సమా జాన్ని సంఘటితం చేసి 500 వందల ఏళ్ల పోరాటం తర్వాత అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణాన్ని సాధ్యంచేశారని, తిరుమల తిరుపతి పరిరక్షణ సమితి ద్వారా మత మార్పిడి ప్రయత్నాలను అడ్డుకున్నారని, కాశ్మీర్లో 370వ ఆర్టికల్ రద్దుకు దోహదం చేశారని ఆయన గుర్తు చేశారు. సేవా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆర్.ఎస్.ఎస్ ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో)గా నిలిచిందని చెప్పారు. మన పిల్లలకు చిన్నతనం నుండే మనం సాంస్కృతి సాంప్రదాయాలు నేర్పుతూ ఆచరింపజేయించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఖండ ఆకుల మహేష్, గంగారెడ్డి, ఖండ సహవ్యవస్థా ప్రముఖ్ అంబల్ల శివ, అజయ్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏం.బి.బి.ఎస్ సీటు సాధించిన మాలోత్ ఠాకూర్‌కి గ్రామ పెద్దల సన్మానం



**రుద్రంగి సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం సర్పంచ్ తండా గ్రామానికి చెందిన మాలోత్ సంతోష్,శారద చిన్న కుమారుడు మాలోత్ ఠాకూర్ సిద్దిపేట ప్రభుత్వ కళాశాలలో ఏం.బి.బి.ఎస్ సీటు సాధించిండం జరిగింది. గిరిజన కుటుంబంలో పుట్టిన బిడ్డ సీటు సాధించినందుకు ఉమ్మడి మానాల లోని గ్రామ పెద్దలందరూ వారిని సన్మానం చేయడం జరిగింది.వారిని రానున్న రోజుల్లో కష్టపడి చదివి పట్టా పొంది డాక్టర్ గా మంచి పేరు తెచ్చుకోని మానాల గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశీర్వదించండం జరిగింది.ఠాకూర్ ఈ సీటు సంపాదించడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. చదువుకు తోడ్పాటు అందించిన తల్లి తండ్రుల కృషి ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మనలా మాజీ సర్పంచ్ రిటైర్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మాలోత్ నరహరి నాయక్,బి.ఆర్. ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దేగావత్ తిరుపతి, ప్యాక్స్ వైస్ చైర్మన్ భూక్యా అంబర్సింగ్,మాజీ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్,నాయకులు భూమా నాయక్, రఘుపతి, గంగ్య నాయక్, శర్మన్ చందర్, గజన్ లాల్ ,సంతోష్, బన్నాజీ, గుగులోత్ దేవేందర్ ,మదన్ మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి లను అరెస్టు చేయడం సిగ్గుచేటు

## సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్



**బోధన్, సెప్టెంబర్ 25 ( జనంసాక్షి ) :** అంగన్వాడి టీచర్లను అరెస్టు చేయడం సిగ్గుచేటని సిఐటియు జిల్లా అధ్యక్షులు జె శంకర్ గౌడ్ స్పష్టం చేశారు. అంగన్వాడి టీచర్లు తలపెట్టిన చలో హైదరాబాద్ లో భాగంగా గురువారం బోధన్ పోలీసులు అంగన్వాడీ టీచర్లను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చిందని అన్నారు. అధికారం వచ్చి 21 నెలలు పూర్తి చేసుకున్నప్పటికీ ఇచ్చిన హామీలను ఏమాత్రం పరిష్కరించకుండా కాలయాపన చేయడం సరికాదని అన్నారు. అనేకసార్లు తమ సమస్యలను పరిష్కరించమని అధికారులకు మంత్రులకు విన్నవించుకున్నా ఉపయోగం లేని స్థితిలో తప్పనిసరి పరిస్థితుల్లో సిఐటియు ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విఫలం చేయడానికి అంగన్వాడీ టీచర్లను అరెస్టులు చేస్తూ భయపెట్టడం సరికాదని అన్నారు. అరెస్టులు చేయడం ద్వారా ఉద్యమాలు ఆపలేరని హెచ్చరించారు. ఈ విధానాన్ని మానుకొని వెంటనే ఇచ్చిన హామీలను పరిష్కరించాలని అన్నారు. రిటైర్మెంట్ అయినా అంగన్వాడీ టీచర్లు ఆయాలకు వారికి వచ్చే బెనిఫిట్స్ ని 14 నెలలుగా ఇవ్వలేదని గుర్తు చేశారు. తమ బెనిఫిట్స్ ని అందుకోకుండానే కొద్దిమంది చనిపోవడం జరిగిందని అన్నారు. ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికే రైతులు,పేద, ప్రజలు అన్ని రంగాల కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నారని గుర్తు చేశారు. అంగన్వాడీ కార్మికులకు, రైతులకు పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఎక్కువ రోజులు ఉండబోదని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కార్మికులకు, ప్రజలకు, రైతులకు న్యాయం చేసి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని రేవంత్ రెడ్డి సర్కార్ను కోరారు. అరెస్టు అయిన వారిలో రేణుక, విజయలక్ష్మి,ఉన్నారు.

# సంవత్సరం పాటు బెయిల్ లేకుండా జైలుకే పరిమితం

## ముగ్గురు పై పిడి యాక్ట్ అమలు- ఎస్పీ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి టెంపర్ 25 (జనం సాక్షి)**జాతీయ రహదారులపై దొంగతనాలు, దారి దోపిడీలకు పాల్ప డిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాపై పడి ఆక్ట్ అమలు చేసినట్లు ఒక సంవత్సర కాలం పాటు బెయిల్ లేకుండా జైలుకే పరిమితం చేసినట్లు తరచూ నేరాలకు పాల్పడుతున్న వారికి పిడి ఆక్ట్ తప్పదని జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర, గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళి తేకామారెడ్డి, నిజామాబాద్ మరియు నిర్మల్ జిల్లాలలో రహదారులపై వాహనదారులను లక్ష్యంగా చేసుకొని మారణాయుధాలతో దాడులు చేసి దారి దోపిడీలు చేయడం, గ్రామాలలో తాళాలు వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలు చేసి, ఇంట్లో ఉన్న వారిపై కూడా దాడులు చేసిన అంతర్రాష్ట్ర పార్థి దొంగల ముఠా సభ్యులను అరెస్టు చేసి పిడి యాక్ట్ అమలు చేసినట్లు తెలిపారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణ బాబు షిండే అలియాస్ కృష్ణ కుమార్ షిండే 25, నివాసం: ఔరాద్, జిల్లా బీదర్, కర్ణాటక నామ్ దేవ్ అలియాస్ రామ్‌కిషన్ భోస్లే అలియాస్ రామ్‌దాస్ 28, మంగ్యాల్ తడా, జిల్లా నాందేడ్, మహారాష్ట్ర రాథోడ్ అజిత్ రమేశ్ అలియాస్ అజయ్ 21, నివాసం: వసూర్, జిల్లా నాందేడ్, మహారాష్ట్ర వీరిపై గతంలో మహారాష్ట్ర రాష్ట్రంలోని ఉద్గిరి రూరల్ మరియు నీలంగా పోలీస్ స్టేషన్లలో హత్య మరియు హత్యాయత్నం కేసులు నమోదు చేయబడ్డాయి. ప్రస్తుతం ముగ్గురు నిందితులు నిజామాబాద్ సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నారు.జిల్లా కలెక్టర్, కామారెడ్డి జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. సంతోష్ కుమార్, గాంధారి యస్ఐ ఆంజనేయులు మరియు హెడ్ కానిస్టేబుల్ వి.ఎల్. నర్సింలు గురువారం నిజామాబాద్ సెంట్రల్ జైలు యందు ముగ్గురు నిందితులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇకపై ఎవరైనా తరచూ నేరాలకు పాల్పడుతూ సమాజంలో శాంతి-భద్రతలకు విఘాతం కలిగిస్తే, వారు పూర్తిగా జైలు జీవితానికే పరిమితమయ్యే అవకాశం ఉంటుందని. కాబట్టి నేరాలు చేయడం మానుకుని, అలాంటి ఆలోచనలు కూడా రాకుండా చూసుకొని, సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎవరైనా ఇలాంటి నేరపూరిత చర్యలకు పాల్పడితే ఇకపై వారిపై కూడా కఠిన చర్యలు తీసుకొని, పీడీ యాక్ట్ ప్రయోగించి జైలుకు పంపడం తప్పదని ఎస్పి స్పష్టం చేశారు.

## పదవ తరగతి బ్యాచ్ మిత్రుల సహాయహస్తం



**ముస్తాబాద్ సెప్టెంబర్ 25( జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం, ఆవునూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మన చిన్ననాటి మిత్రుడు భాస్కర్ తల్లి ఇటీవల మరణించారు. ఈ దుఃఖ సమయంలో భాస్కర్ కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవడానికి పదవ తరగతి బ్యాచ్ మిత్రులు ముందుకు వచ్చారు. ఇప్పటివరకు మిత్రుల సహకారంతో జమ అయిన మొత్తం 10,700, తో పాటు, మన మిత్రుడు బూరుజికింది వెంకటేష్ (వైన్స్) గారి నుండి అందిన 25 కేజీల బియ్యం బ్యాగ్ను ఉదయం భాస్కర్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంలో సహాయం అందించిన ప్రతి ఒక్క మిత్రునికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. వారి సహకారం భాస్కర్ కుటుంబానికి ఎంతో బలాన్ని, ఊరటను కలిగించింది. మనమంతా ఒకరికొకరం అండగా నిలబడితేనే నిజమైన మిత్రత్వం విలువ బయటపడుతుంది అనే విషయాన్ని ఈ కార్యక్రమం మరోసారి స్పష్టం చేసింది. భవిష్యత్తులో కూడాఅవసరం వచ్చినప్పుడల్లా మనమంతా ఒక కుటుంబంలా కలిసికట్టుగా ఉండాలని సంకల్పించాము. మిత్రుల సహకారం, మద్దతు చిరస్మరణీయమైనది.

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం




**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** జమ్మికుంట పట్టణానికి 15 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కి, ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకి, డిసిసి అధ్యక్షులు సత్యనారాయణకి, హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబుకి జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దేశిని కోటి,సుంకరి రమేష్,ఎర్రం సతీష్ రెడ్డి,పరశురాం,సాయిని రవిలు మాట్లాడుతూ జూన్ నెల లోనే కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితెల ప్రణవ్ జమ్మికుంట పట్టణానికి ఎన్ని నిధులు ఎక్కడెక్కడ అవసరమున్నాయో లొకేషన్స్ స్వీకరించి మా ప్రాంత నాయకులను మాజీ కౌన్సిలర్లను అడిగి తెలుసుకుని మన కరీంనగర్ జిల్లా మంత్రి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారం తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి జమ్మికుంట పట్టణానికి 15 కోట్లు,హుజురాబాద్ పట్టణానికి 15 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు గాను వారికి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మారపల్లి బిక్షపతి,ఎలగందుల సరూప శ్రీహరి, దేశిని రాధా సదానందం, శ్రీపతి నరేష్ , రావి కంటి రాజు, పిట్టల శ్వేత రమేష్, వెనిశెట్టి ప్రకాష్, కూతాడి తిరుపతి కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్,పంజాల అజయ్, చిన్నింటి నాగేందర్, దొడ్డే సదానందం,మైస రమేష్నరసయ్య, సునీల్,ఖలీల్ .తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక మండల మున్నూరు కాపు యువత మండల అధ్యక్షుడిగా :మద్దుల ప్రశాంత్ పటేల్

**వీణవంక సెప్టెంబర్ 25 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన వీణవంక మండల మున్నూరు కాపు యువత మండల స్థాయిలోజరిగిన సమావేశంలో మున్నూరు కాపుయువత వీణవంక మండల మున్నూరు కాపు అధ్యక్షుడిగా మద్దుల ప్రశాంత్ పటేల్ కు ఏకగ్రీవంగా నియమిస్తూ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ గురువారం రోజున నియామక పత్రాలు అందజేయడం జరిగింది. అనంతరం వారికి శాలువతో ఘనంగా సన్మానించారు. ప్రశాంత్ పటేల్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇమిడిశెట్టి మోహన్ మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి ఆశనేని తిరుపతి తోపాటు మున్నూరు సంఘం నాయకులు మున్నూరు సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నాగిరెడ్డిపేట్ మండల మదన్ మోహన్ యూత్ ఫోర్స్ అధ్యక్షులు తలారి సంతోష్



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 25 జనం సాక్షి...**ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశానుసారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో నిర్వహించిన మదన్మోహన్ యూత్ ఫోర్స్ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. నాగిరెడ్డిపేట్ మండల మదన్ మోహన్ రావు యూత్ ఫోర్స్ అధ్యక్షులుగా తలారి సంతోష్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోనీ మదన్ మోహన్ రావు యూత్ ఫోర్స్ కమిటీలను అన్ని గ్రామాలలో బలోపేతం చేయాలని నాగిరెడ్డిపేట్ మండల మదన్ మోహన్ యూత్ ఫోర్స్ అధ్యక్షులు సంతోష్ తెలిపారు. నాగిరెడ్డిపేట మండలంలో మదన్ మోహన్ రావు యూత్ ఫోర్స్ కమిటీలు లేని గ్రామాలలో నూతన యూత్ కమిటీ చేసి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆశయాలను మరియు ప్రజాసేవ సిద్ధాంతాన్ని ప్రోత్సహించాలని యువత బాగా సౌమ్యాన్ని సమీకరించాలి మరియు కమ్యూనిటీ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలని మండల మరియు నియోజకవర్గ సమన్యాయ కమిటీ చేసి ఈ నియామకం కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్ నాయక్,ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎంఐఎఫ్ సంతోష్ నాయక్,ఎంఐఎఫ్ నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షులు నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్,మైనార్టీ మండల అధ్యక్షులు ఇమామ్, మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య,మండల కోఆప్షన్ సభ్యులు షాహిద్ పాష,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, మధు,మురళి గౌడ్,విఠల్,చినుర్ గ్రామ అధ్యక్షులు గంపల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌జీ-1 జీఎం కార్యాలయ ఆవరణలో బతుకమ్మ సంబురాలు

**గోదావరిఖని, జనంసాక్షి :**బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీఎం కార్యాలయ ఆవరణలో గురువారం సాయంత్రం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆర్‌జీ-1 ఏరియా జీఎం డి.లలిత్‌కుమార్, ఆర్‌జీ-1 సేవా అధ్యక్షురాలు అనిత-లలిత్‌కుమార్ హాజరై కొబ్బరికాయ కొట్టి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ విధినిర్వహణలో బిజీగా ఉంటున్న ఉద్యోగులు పండుగలలో మాత్రం సంప్రదాయ దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో రకరకాల పూలతో బతుకమ్మలు పేర్చి సంబురాలు చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అలాగే మహిళల మానసిక ఉల్లాసానికి భక్తిభావానికి తెలంగాణ సంస్కృతిలో భాగంగా పూవులనే దేవతలుగా తీరొక్కపూవులను బతుకమ్మలుగా పేర్చి 9 రోజులు పూజించే గొప్ప సంస్కృతి మన దేశానిదన్నారు. ఈ సంస్కృతి. .సంప్రదాయల గురించి నేటితరం వారికి తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సిఎంఓఏఐ ప్రతినిధి క్రాంతికుమార్, ఎఐటియుసి ప్రతినిది రాజు, డీజీఎం (ఫైనాన్స్ ) ధనలక్ష్మిబాయి, పర్చేస్ అధికారి బీమా, డివైపియం వేణు, సీనియర్ పిఒ హనుమంతరావు, ఇతర అధికారులు, లేడిస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్‌జీ-1 గనులపై ఐఎన్‌టీయూసీ పాలాభిషేకాలు



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి కార్మికులకు 34శాతం లాభాల వాటా, కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్ ప్రకటించడంలో కీలకపాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రివర్యులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి,రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్‌ప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయాలని ఐఎన్‌టీయూసీ సెంట్రల్ కమిటీ నిర్ణయం మేరకు గురువారం ఆర్‌జీ-1లోని అన్ని గనులు, ఓపెన్‌కాస్ట్, వివిధ డిపార్టుమెంట్లలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు .అన్ని గనులు,డిపార్ట్మెంట్ల పిట్ సెక్రటరీలకు, సెంట్రల్ నాయకులకు, బ్రాంచ్ కమిటీ నాయకులకు ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు కచ్చకాయల సదానందం కృతజ్ఞతలు తెలిపారు.

## అలాయ్..బలాయ్ నూతన కమిటి



**గోదావరిఖని, జనంసాక్షి :**సామాజిక ఐక్యవేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 5న (ఆదివారం) అలాయ్ బలాయ్ కార్యాక్రమాన్ని నిర్వహిస్తామని వ్యవస్థాపక అధ్యక్షులు క్యాతం వెంకటరమణ తెలిపారు. గత 13 సంవత్సరాలుగా గోదావరిఖనిలో నిర్వహిస్తున్న అలాయ్..బలాయ్ అక్టోబర్ 5వ తేదీన నిర్వహించనున్నామన్నారు. అలాయ్ బలాయ్ కార్యక్రమం ఆహ్వాన సమితిని గురువారం జవహర్‌నగర్ శిశు మందిర్‌లో వివిధ కుల సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నామన్నారు. అధ్యక్షులుగా ప్రభుత్వ విశ్రాంతి ఉపాధ్యాయులు, పద్మశాలి సంఘం అధ్యక్షులు బండారి రాయమల్లు, ప్రధాన కార్యదర్శిగా సబ్బు మల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. క్యాతం వెంకటరమణ కాషాయ కండువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. గోదావరిఖనిలోని దాదాపు 50 మందికిపైగా కుల సంఘాల వందలాదిమంది ప్రతినిధులతో నిర్వహించటానికి కృషి చేస్తానని,సామాజిక అసమానతలకు తావులేకుండా 13 సంవత్సరాలుగా నిర్వహిస్తుండడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముసుకుల భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ జేపీఏ చెక్కు అందజేత



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామానికి చెందిన పిట్లం గంగాబోయి చిన్న కొడప్గల్ సొసైటీలో సభ్యునిగా ఉన్నారు. ప్రమాదవశాత్తు మరణించడంతో పిట్లం గంగాబోయి భార్య సాయవ్వకు 2,00,000 రూపాయల జేపీఏ ఇన్సూరెన్స్ చెక్కును చైర్మన్ నాగిరెడ్డి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి హన్మాగౌడ్, వైస్ చైర్మన్ గంగాగౌడ్, డైరెక్టర్లు పెంటయ్య, సాయాగౌడ్, సీనియర్ నాయకులు మల్లప్పపటేల్,మాజీ సర్పంచ్ బొద్నం విఠల్, నాయకులు ఉన్నారు.

## ఆర్టిసి డిపో మేనేజర్ గా దినేష్ నియామకం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**నూతనంగా కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ గా నియామకమైన దినేష్ గురువారం కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆర్టీసీ బస్సులు నిర్ణీత సమయానికి ప్రయాణికులను గమ్యానికి చేర్చేలా ప్రణాళిక బద్ధంగా బస్సులను నడిపించాలని, విద్యార్థులకు, మహిళలకు, ఇతర సాధారణ ప్రయాణికుల ప్రయాణానికి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా పర్యవేక్షించాలనిజిల్లా కలెక్టర్ ఆర్టిసి నూతన డిఎం కు సూచించారు.

## జాతిపిత మహాత్మా గాందీ స్ఫూర్తితో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



### -ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ

యైటీంక్లయిన్ కాలని, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) : జాతిపిత మహాత్మా గాందీ స్ఫూర్తితో మన చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్జీ-2 ఎస్ఓటుజీఎం మాలోత్ రాముదు ఉద్యోగులకు, కార్మిక కుటుంబాలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో సెప్టెంబర్ 16 నుండి 30 వరకు అక్టోబర్ 02వ తేదీ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమములో బాగంగా స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 లో రెండవ దశ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గురువారం జీఎం ఆఫీసు ముందు ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఓటుజీఎం ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి అధికారులతో కలసి పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో భారతదేశంలోని పౌరులందరికీ పరిశుభ్రతను సహజమైన అలవాటుగా. ఒక ప్రధాన సామాజిక విలువగా మార్చడం ఈ ప్రచార లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టి అధికారి సంతోష్ కుమార్, ఎన్విరాల్‌మెంట అధికారి కొత్తూర్ సురేష్‌బాబు, డీవైపీఎం వేణుగోపాల్, వంశీధర్, సివిల్ ఈఈ ప్రతాపగిరి రాజు, వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కుంకుమార్ఛనలు,ఛండీహెూమం



యైటీంక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 25 (జనంసాక్షి) : శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత వద్ద మహిళలు కుంకుమార్చనలు భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రతిష్టించిన అమ్మవారు గురువారం శ్రీ కాత్యాయనిదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పూజారి బంధుగుల అరవింద్‌స్వామి బృందం పాల్గొని కుంకుమార్చనలు, ఛండీ హెూమం అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి, మహా అన్న ప్రసాదం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపకులు కొండిల్ల రాంచందర్, బండ రమేష్ రెడ్డి, యాదగిరి మల్లేష్, మండల రమేష్, కొమ్ము గట్టయ్య, సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**పరమ పూజనీయ డా. కేశవరామ్ బలీరామ్ హెడ్గేవార్ 1925లో మహారాష్ట్రలోని నాగపూర్ లో కేవలం పది మందితో ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి అన్నారు. గురువారం రోజున తిమ్మాపూర్ ఖండ పర్లపల్లి లో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ... 1925 నుండి 2025 ఏళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానం పూర్తిగా దేశసేవకోసమే కొనసాగిందన్నారు. భారతీయ చరిత్ర , సంస్కృతి, సాంప్రదాయాలను రక్షించడానికి , దేశ పరం వైభవ స్థితి కోసం ఆర్ఎస్ఎస్ వందేళ్ల గా పనిచేస్తుందన్నారు. దేశంలో ఏ ప్రకృతి విపత్తులు , అనుకోని ప్రమాదాలు సంభవించిన ముందుకు వచ్చి ప్రజలకు సేవ చేసిన ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ యే అన్నారు. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచ పరివర్తన్ దిశలో సంఘం ప్రయాణాన్ని మొదలుపెట్టిందన్నారు. అందులో భాగంగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, సామాజిక సమరత, స్వదేశీ , పౌర నియమాలు / బాధ్యత లు అనే అంశాలతో ముందు కొనసాగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీ జి బి పర్లపల్లి శాఖ మేనేజర్ గుగులోతు తిరుపతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి, ఆర్ఎస్ఎస్ బాధ్యులు నర్సింగ్ జి, పర్లపల్లి ఉపఖండ ప్రముక్ బుడిగే రమేష్ జి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టి యు డబ్ల్యు జే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



**మెట్ పల్లి, సెప్టెంబర్ 25,(జనం సాక్షి)**టి యు డబ్ల్యు జే (ఐజేయు) జగిత్యాల జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్ , గౌరవ సలహాదారులు దాసం కిషన్,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఎండి అఫ్రోజ్,బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్,బొల్లం రాజు,ఆదిల్ అమ్ముల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తేనే అనుమతి ఇవ్వాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**ఆసుపత్రులు, రోగ నిర్ధారణ కేంద్రాలు నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు .గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్టిక్ రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ఆస్పత్రులుగాని, రోగ నిర్ధారణ కేంద్రాలు గాని ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకొని మాత్రమే ఆసుపత్రి నడపాలని అన్నారు. అనుమతి లేని ఆసుపత్రులకు, రోగ నిర్ధారణ కేంద్రాలకు నోటీసులు జారీ చేయాలని అనుమతి లేని ఆస్పత్రులు గాని రోగనిద్ధాన కేంద్రాలు గాని అడ్వర్టైజ్మెంట్ చేయకూడదని అన్నారు. అర్హత లేని వారు వైద్యం చేయరాదని అలా చేస్తే అలాంటి ఆసుపత్రులను వెంటనే సీజ్ చేయాలని ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు విధిగా ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ ను పరిశీలించాలని అన్నారు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, డిసిహెచ్ఎస్ విజయలక్ష్మి, జిల్లా ఉపవైద్యాధికారులు, మెడికల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ మహిళా సోదరీమణులకు అథిపెద్ద పండుగ



**కామారెడ్డి జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**బతుకమ్మ పండుగ మహిళా సోదరీమణులకు అతిపెద్ద పండుగ అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్లో మహిళా,శిశు సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డిలతో కలిసి మహిళలతో బతుకమ్మ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటేనే మహిళలకు ఒక ప్రత్యేక అనుభూతి అని అన్నారు. బతుకమ్మ పండుగ మహిళలకు అన్ని పండుగలలో పెద్ద పండుగ అని, బతుకమ్మ పండుగ ఆడడానికి మహిళలు ఎంతో ఉత్సాహాన్ని చూపి ఎంతో సంతోషంగా, ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. జిల్లాలో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించాలనే ప్రభుత్వ సూచనల మేరకు ప్రతిరోజు కలెక్టరేట్లో బతుకమ్మ ఉత్సవాల నిర్వహించడంతోపాటు జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, ఎక్సైజ్ సూపరింటిండెంట్ హనుమంతరావు, ఎక్సైజ్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా ఉద్యోగులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, టీఎన్జీవో ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏటీసీ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ రామగుండం ఏటీసీ సెంటర్ ను గురువారం సందర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏటీసీ సెంటర్‌లను ప్రారంభించనున్న నేపథ్య ంలో రామగుండం ఏటీసీ సెంటర్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం ప్రాంతానికి ఈ ఏటీసీ సెంటర్ ఎంతో మేలు చేస్తుందని, భవిష్యత్తులో ఈ సెంటర్ ద్వారా మరిన్ని సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయానికి రేకుల పై కప్పు నిర్మించిన కాంగ్రెస్ నాయకులు సుధాకర్

**రామగుండం, జనంసాక్షి :**అంతర్గాం మండలంలోని ఆకనపల్లి గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి.అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గాదె సుధాకర్ గురువారం రేకులతో పై కప్పు నిర్మించాడు. గ్రామస్తుల ఆరాధ్య దైవమైన పోచమ్మ ఆలయానికి పై కప్పు లేక అమ్మవారికి నీడ లేకపోవటంతో. రూ 22 వేయిల తన స్వంత ఖర్చులతో నిర్మించానని. అమ్మవారిని దర్శించుకునే భక్తుల ఇబ్బందులు లేకుండా చూడాలని. భక్తులకు సౌకర్యవంతంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్బంగా గ్రామస్తులు గాదె సుధాకర్ ను అభినందించారు

### శర వేగంగా కొనసాగుతున్న

# ఆలయ పనులు



అభివృద్ధి కొరకు నిధులు కేటాయించడంతో పాటు ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు గతంలోనే శంకుస్థాపన చేశారు. ఇప్పటికే రాజన్న ఆలయంలోని కళాభవన్,ఆలయ ఈవో కార్యాలయం కూల్చివేశారు. ప్రస్తుతం రాజన్న ఆలయం 24 గుంటల విస్తీర్ణం ఉండగా అభివృద్ధి పనులలో భాగంగా నాలుగు ఎకరాల పై చిలుకు విస్తరణ జరగనుంది. అభివృద్ధి పనులలో భాగంగా ఇప్పటికే ఆలయ కూల్చి వేశారు. ఈవో కార్యాలయమును కూల్చి వేయడంతో తాత్కాలికంగా భీమేశ్వర సదన్లో ఈవో కార్యాలయం ఏర్పాటు చేశారు. దసరా తదుపరి ఆలయ మూసి వేసేందుకు రంగం సిద్ధమవుతున్న ఇప్పటి వరకు అధికారికంగా ప్రభుత్వము కానీ దేవాదాయ శాఖ అధికారులు కానీ ఎలాంటి ప్రకటన చేయడం లేదు. ఆలయ అభివృద్ధి పనులు భాగంగా శ్రీ స్వామివారిని దర్శించుకునే భక్తులకు భీమేశ్వర ఆలయంలో స్వామివారి దర్శన ఏర్పాట్ల కోసం షెడ్లు క్యూలైన్ల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయి. మరో నాలుగైదు రోజుల్లో భీమేశ్వరాలయంలో పనులన్నీ పూర్తి చేసేందుకు ఆలయ ఇంజనీరింగ్ అధికారులు కృషి చేస్తున్నారు.ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా భక్తులకు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శన సౌకర్యం వుండదు. స్వామివారికి ప్రతినిత్యం జరిగే సుప్రభాత సేవ నుండి పవళింపు సేవల వరకు జరిగే నాలుగు పూజలను ఆలయ అర్చకులు యధావిధిగా కొనసాగిస్తారు.కానీ భక్తులకు మాత్రం స్వామివారి దర్శన సౌకర్యం భీమేశ్వర ఆలయంలో ఏర్పాటు చేస్తున్నారు.ప్రజా ప్రభుత్వ పాలనలో మొదటి దశగా చేపట్టనున్న అభివృద్ధి పనులు రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ మాత్రమే నిర్వహించనున్నారు.ఇందుకోసం మొదటగా రూ.75 కోట్లను విడుదల చేశారు. బడ్జెట్ లో రూ 150 కోట్లను కేటాయించారు. పట్టణంలో మూలవాగ్ నుండి రాజన్న ఆలయం వరకు రహదారి విస్తరణ జరిగింది.ఇటీవల ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో, అర్చకులు శృంగేరి వెళ్ళి వచ్చారు. అనంతరం ప్రభుత్వ విప్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆలయంలో చేపడుతున్న పనులు మరియు శృంగేరి పర్యటన వివరాలను విప్ వివరించారు.

# డాక్టరేట్ పట్టా పొందిన కాయిత సతీష్ యాదవ్





**వీణవంక సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
వీణవంక మండలంలోని గన్ముకుల గ్రామానికి చెందిన కాగిత సతీష్ యాదవ్ కు డాక్టరేట్ పట్టా ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగానికి చెందిన పరిశోధకుడు కాయిత సతీష్ యాదవ్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఆయన 'గొల్లకురుమాస్ సోషల్ హిస్టరీ,కాంటెంపరరీ స్టేటస్ అండ్ ఫ్యూచర్ ప్రాస్పెక్ట్స్ ఏ సోషియాలజికల్ స్టడీ ఆఫ్ పాలమూరు రీజియన్ ఇన్ తెలంగాణ స్టేట్'అనే అంశంపై సమగ్ర పరిశోధన చేశారు.ఈ పరిశోధనకు డాక్టర్ ఎన్ వి మాధురి హెచ్ సి యు అసోసియేట్ ప్రొఫెసర్ ప్రధాన పర్యవేక్షకురాలిగా,డాక్టర్ రామ్ షెఫర్డ్ భీనవేని బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఓయూ సహ పర్యవేక్షకునిగా మార్గనిర్దేశం చేశారు. వీణవంక మండలం లోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన వ్యవసాయ గొర్రెల కాపరి కుటుంబంలో పల్లెటూరులో జన్మించిన సతీష్ యాదవ్ పాలమూరు ప్రాంత మేతకార్మికుల వలస జీవనాన్ని పరిశీలించి,వారి చరిత్ర, వలసల కారణాలు, ప్రస్తుత పరిస్థితులు,అలాగే గ్లోబలైజేషన్, పారిశ్రామికీకరణ, పట్టణీకరణ ప్రభావా లను లోతుగా అధ్యయనం చేశారు.
తన పరిశోధనలో గొల్లకురుమల సామాజిక చరిత్ర, వృత్తి,సాంస్కృతిక వారసత్వం, తాళపత్ర గ్రంథాలు,రాగిపలకల ఆధారాలు, అలాగే పెద్దిరాజు,పెద్దమ్మ, వారి కుమారుడు కాటమరాజు వంటి జానపద వీరుల గాథలను విశ్లేషించారు. అంతే కాకుండా ఆశ్రిత కులాలైన మంద హెచ్చులు, బైకాని, పొడపోతులు,బీరన్నలు తదితర ఉపకులాల సమాచారాన్ని కూడా నిక్షిప్తం చేశారు. ప్రభుత్వ పథకాలు పశువు రక్షణ సేవలు ఈ వృత్తిజీవులకు చేరడం లేదని, భవిష్యత్తులో ఇది తీవ్రమైన సమస్యలకు దారి తీస్తుందని తన పరిశోధనలో సతీష్ యాదవ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా తన ఉన్నత చదువులకు సహాయ సహ కారాలు అందించుకుంటూ చదివించిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రొఫెసర్లు రామ్ షెఫర్డ్ భీనవేణి,డాక్టర్ పరంధాములు,ప్రొఫెసర్ విష్ణుదేవ్, ప్రొఫెసర్ గణేష్ తోపాటు సహపరిశోధకులు, మిత్రులు అందించిన సహకారాన్ని కృతజ్ఞతలు తెలియచేశారు.

### తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

# యాత్ర దానం చేయండి

### దసరా స్పెషల్ లక్కీడ్రా




**పిట్లం సెప్టెంబర్, 25 (జనంసాక్షి)**
ఆర్టీసీ ప్రయాణికులకు మరియు పేదలు, వృద్ధులు, వికలాంగులకు, విద్యార్థులకు, విజ్ఞాన, విహార యాత్రలు, కొరకు ఎవరైనా ఎన్ఆర్ఐ దాతలు ముందుకు రావాలని వారి కలలు నెరవేరడానికి కృషి చేయాలని అని తెలిపారు. జీవితంలో రకరకాల దానాలు చేస్తుంటాం బహుమతులు ఇస్తుంటాం కానీ వాటి ప్రభావం కొద్ది రోజులు లేదా కొన్ని గంటలు మాత్రమే ఉంటుంది. కానీ ఒక యాత్ర బహుమతిగా ఇస్తే ఎప్పుడు చూడని ప్రదేశాలను చూపిస్తే వారి హృదయంలో ఆ జ్ఞాపకాలు చిరకాలంగా నిలుస్తారు, అని తెలిపారు. మరియు దసరా కానుకగా తేదీ 27 9 2025 నుండి 6 10 2025 వరకు సెమి డీలక్స్, డీలక్స్, సూపర్ లగ్జరీ, బస్సులలో ప్రయాణం చేసే ప్రయాణికులు టికెట్ వెనకాల వారి పేరు ఫోన్ నంబరు రాసి బాన్సువాడ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన డబ్బాలో వేయగలరు. ఇట్టి టికెట్లను నిజామాబాద్ రీజినల్ పరిధి లెవెల్ లో డ్రా తీసి మొదటి బహుమతి గెలుచుకున్న వారికి 25 వేల రూపాయలు రెండవ బహుమతి గెలుచుకున్న వారికి 15 వేల రూపాయలు మూడో బహుమతి పదివేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది కావున ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్ సరితా దేవి తెలిపారు.

# పండిట్ దీన దయాల్ జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
ఏకాత్మ మానవతా వాద సిద్ధాంతకర్త, అంత్యోదయ స్ఫూర్తిప్రధాత పండిట్ దీనదయల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో మొక్కలు నాటి, ఆ మహనీయుని చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ఏవి అయినా చిట్ట చివరి వ్యక్తికి చేరాలనే ఉద్దేశంతో అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంతాన్ని పండిట్ దీన్ దయాళ్ రూపొందించారని, ప్రముఖ సంఘ సంస్కర్తగా, అర్థశాస్త్రవేత్తగా, ఆయన విశేష సేవలు అందించారని, అన్నారు. భారతీయ జన సంఘ్ ద్వారా భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఆ మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారికి మా ఘన నివాళులు అని అన్నారు.

# ఇజ్రాయిల్ లో పిప్రి గ్రామస్తుల ఆత్మీయ సమ్మేళనం



**ఆర్మూర్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** బతుకుతెరువు కోసం ఇజ్రాయిల్ వెళ్లిన పిప్రి గ్రామస్తులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించు కున్నారు. ఇటీవల మన తెలంగాణ ప్రాంతంలో మొదలెట్టిన కండువాలు మార్చుకునే సంప్రదాయాన్ని ఇజ్రాయిల్ లో పిప్రి గ్రామస్తులు లూనా పార్కులో అందరూ కలుసుకుని ఆత్మీయంగా జరుపుకున్నారు.ఒకరినొకరు కండువాలు మార్చుకొని మన భోజనాన్ని తలపించేలా ఆనందంగా గడిపారు.కష్టనష్టాలలో ఒకరికొకరు తోడుగా నిలిచే అనుబంధాన్ని ఆత్మీయతను ఐక్యత గా కొనసాగుతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పిప్రి గ్రామస్తులు రవి యాదవ్,మోర్తాడ్ శేఖర్,రాము,రాజు కుమార్, నరేష్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేసిన భానుప్రకాశ్




**కామారెడ్డి జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన శ్రీనివాస్ సిద్దిపేట్ ప్రభుత్వ వైద్యశాలలో బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో సిద్దిపేట్ కు చెందిన స్వాములపల్లి భానుప్రకాష్ సహకారంతో బి పాజిటివ్ రక్తాన్ని, మెదక్ జిల్లా నార్సింగ్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై కొల్లుగారి నరసింహ కు బి పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి రోజు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వైద్యశాలలో చికిత్సల నిమిత్తమై పది మంది వరకు వివిధ గ్రూపుల రక్తము కోసం సంప్రదించడం జరుగుతుందని వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరం రక్తుదాతల సహకారంతో అందజేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.నేటి సమాజంలో ఇప్పటికి రక్తదానం పట్ల అపోహలు ఉన్నాయని,కొన్ని సందర్భాల్లో బాధితుల కుటుంబ సభ్యులు కూడా రక్తదానానికీ ముందుకు రావడం లేదని అన్నారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి వివరాలను 9492874006 కు పంపించాలని అన్నారు.

## ప్రభుత్వం ఆదుకోవాలి..



**గంభీరావుపేట సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** గంభీరావుపేట మండల కేంద్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ గ్రామంలో బక్క నరసయ్య, గురువారం రోజు ఇల్లు గోడ కూలిపోవడం జరిగింది, ప్రభుత్వం ఆదుకోవాలని, నిరుపేద కుటుంబానికి చెందినవాడని, ఇంటిని పరిశీలించి, స్థానిక ఎమ్మార్వో , మరియు జిల్లా కలెక్టర్ ఆదుకోవాలని నరసయ్య కోరారు,

# స్వీపర్స్, స్కావెంజర్స్ సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా




**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 25, (జనంసాక్షి) :** స్వీపర్స్, స్కావెంజర్స్ కార్మికులు నేహ్రు విగ్రహం వద్ద నుండి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఎల్లారెడ్డిపేట మండల వనరుల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేసి మండల విద్యాధికారి కృష్ణహరి తమ సమస్యలను పరిష్కరించాలని గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. స్వీపర్స్, స్కావెంజర్స్ 9 నెలల జీతాలు చెల్లించాలని జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా స్వీపర్స్ స్కావెంజర్స్ కన్వీనర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆదర్శ కమిటీల ద్వారా నియమించిన స్కావెంజర్లకు గత సంవత్సరం 5 నెలల 15 రోజుల జీతాలు, ఈ సంవత్సరం 4 నెలల జీతాలు ఖాతాలో జమచేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో గదులు, లాట్రిన్స్, మరుగుదొడ్లు పరిసరాల పరిశుభ్రత పాఠశాల ఆవరణలో చెట్లకు నీరు పోయుట పాఠశాలలు శుభ్రంగా ఉంచుతున్న మాకు నెల నెల జీతాలు రాక బయట అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవడం జరుగుతుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా నియామకం చేసినప్పుడు, నెల నెల జీతాలు వేస్తామని ఇంతవరకు ఇవ్వలేదన్నారు. కోత విధించకుండా నేరుగా మా జీతాలు మా బ్యాంకు ఖాతాలలో జమచేయాలని విద్యాధికారి ద్వారా జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో శుభ్రంగా ఉంటున్నాయంటే స్వీపర్స్, స్కావెంజర్స్ శ్రమ మూలంగానే ఉన్నాయన్నారు. జీతభత్యాలు చెల్లించి చిరుద్యోగులపై కనికరించి బ్యాంకు ఖాతాలలో జీతాలు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవల్సిందిగా విద్యాధికారి ద్వారా విన్నవించుకున్నారు. తమకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 4 లక్షలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రతి నెల 5న జీతాలు చెల్లించాలని, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికులను తొలగించకుండా జిఓ ఇవ్వాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు నర్సవ్వ, మీసం లక్ష్మణ్‌యాదవ్, జిల్లా కన్వీనర్ డి. వెంకటేష్, మహేష్, వరలక్ష్మి, సాయి, కృష్ణ, నర్సయ్య, రజిత, లత, మంజుల, నర్సవ్వ, వచ్చావా నాగమణి, లత, అంజన్న, నర్సవ్వ, పోచవ్వ, కొమరవ్వ, రాజవ్వ, ఇందిరా, కొమరవ్వలు పాల్గొన్నారు.



## పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ ,జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నేతలు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** పండిట్ దీనదయల్ జయంతిని పురస్కరించుకొని పురస్కరించుకుని, మండలం లోని, కనుకుల గ్రామంలో భారతీయ జనతా మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, బీజేవైఎం,నాయకులు వడ్లకొండ శశి వర్ధన్ ఆధ్వర్యంలో వారి ధీ న్ దయాల్ ఉపాధ్యాయ,చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సేవా పక్వాడా అభియాన్ కార్యక్రమంలో భాగంగా అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా కనుకుల పెద్దమ్మతల్లి ఆలయ ఆవరణలో సేవా పక్వడా జిల్లా కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, కొకన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సొదరి మహేందర్ యాదవ్ లతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి దీన్ దయాల్ ఉపాధ్యాయ, చేసిన అద్భుత సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన అంత్యోదయ సిద్ధాంతం, ఏకాత్మ మానవతావాద మార్గాన్ని అనుసరించాలన్న సంకల్పం గొప్పదన్నారు. భారతీయ జన సంఘ్ వ్యవస్థాపణలో కీలక పాత్ర పోషించడం జరిగిందని, ఉత్తరప్రదేశ్ లోని బెగుసరాయ్ రైల్వేస్టేషన్ సమీపంలో వారిని అత్యంత కిరాతకంగా చంపడం జరిగిందని, వారి జ్ఞాపకార్థం రైల్వేస్టేషన్ కి వారి పేరు పెట్టడం జరిగిందని,వారి సేవలను త్యాగాలను స్మరించుకుని వారి ఆశయసాధనకు బీజేపీ నాయకులు కృషిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చాతరాజు రమేష్,ఎల్లేంకి రాజు, కోట నాగేశ్వర్, ఎర్రం సంతోష్ రెడ్డి, కొమ్మిడి రాజేందర్ రెడ్డి,భూసారపు సంపత్, ఎనగందులయెల్లయ్య, శేఖర్ మాస్టర్,ఆకుల లక్ష్మణ్,చిట్టవేని సదయ్య, సలిగంటి కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయకు ఘన నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** మున్సిపాలిటీలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ సేవా పక్వాడ అభియాన్ జిల్లా కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చౌదరి మహేందర్ యాదవ్ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, కొల్లూరి సంతోష్, కోట నాగేశ్వర్, సుల్తానాబాద్ రూరల్ మండల కో కన్వీనర్ సంతోష్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి,పట్టణ కన్వీనర్ ఎల్లంకి రాజు,కో కన్వీనర్ చిట్టవేణి సదయ్య,మరో కోకన్వీనర్ వలస సాయి కిరణ్,గుడ్ల వెంకట్ ,భూసారపు సంపత్,రామిడి రవీందర్, తదితరులు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ విధానాన్ని ప్రవేశపెట్టి అట్టడుగు వర్గాల పేద ప్రజల కొరకై జీవితాన్ని అంకితమిచ్చారని తెలిపారు.

# రబి సీజన్ కు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మంజూరు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** మండలంలోని రైస్ మిల్లులు గత నెల రోజులుగా బియ్యం ఎగుమతులు లేక నిలిచిపోవడంతో, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే బియ్యం ఎగుమతులకు మంత్రుల సహకారంతో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కు అనుమతి పొందినట్టు జిల్లా, మండల రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం సభ్యులు పేర్కొన్నారు. రబీ 24 –25 సంవత్సరం సీజన్ కు సంబంధించి 50,000 మెట్రిక్ టన్నుల ధాన్యము నకు అదనపు కోటాను పెద్దపల్లి జిల్లాకు మంజూరుకు కృషి చేసిన పౌరసరఫరాల శాఖా మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సివిల్ సప్లయ్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పెద్దపల్లి జిల్లాకు కేటాయించిన ధాన్యాన్ని స్వీకరించి పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి అందించామని ప్రస్తుతం బిల్లులు ఖాళీగా ఉండడంతో ఇతర జిల్లాలకు సంబంధించిన టార్గెట్ ను ప్రభుత్వం పెద్దపల్లి జిల్లాకు కేటాయించేలా మంత్రులు కృషి చేశారని దీంతో మండలంలో ఉన్న రైస్ మిల్లులకు వారి వారి టార్గెట్ ను పూర్తి చేసే విధంగా కృషిచేసి ప్రభుత్వానికి బియ్యం నిల్వలను అందిస్తామని పేర్కొన్నారు. దీంతో నెల రోజులుగా నిలిచిపోయిన మిల్లులు పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యాయి. కోటా అనుమతికి అన్నివిధాల సహకరించిన పెద్దపల్లి శాసన సభ్యులు విజయ రమణారావుకుప్రత్యేక కృతజ్ఞతలు మిల్లర్లు తెలిపారు.

# శ్రీవాణి కళాశాలలో అంగరంగ వైభవంగాబతుకమ్మ సంబరాలు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** గురువారం, శ్రీవాణి జూనియర్ డిగ్రీ పీజీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు పూలతో ఆకర్షణీయ మైన బతుకమ్మలు వివిధ రూపాలలో తయారుచేసి బతుకమ్మ ఆడారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ విద్యార్థులతో పాటు, బతుకమ్మ సంబరాలలో భాగస్వామ్యం అయ్యారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మాట్లాడుతూ, ఈ తరం విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలు పాటించడం ముఖ్యమని, అన్ని దేవతలను పూలతో పూజిస్తే పూలనే దేవతగా పూజించే పండగ మన బతుకమ్మ పండుగ అని సూచించారు. విద్యార్థులందరికీ గౌరమ్మ ఆశీస్సులు ఉండాలని, చక్కని విద్యను అభ్యసించాలని కోరారు. బతుకమ్మలను ఆకర్షణీయంగా తయారు చేసుకుని వచ్చిన విద్యార్థులకు రేకులపల్లి సుష్మ,బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, కళాశాల ప్రిన్సిపల్స్ బండారి కమలాకర్ బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**కరీంనగర్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :**
ఈ నెల 25 నుంచి 27 వరకు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాదు జిల్లా మక్తల్ లో అండర్ 17 విభాగంలో జరగనున్న 35వ సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకుస్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి డి. సాత్విక బాలికల విభాగంలో, 10వ తరగతి విద్యార్థి యండి ఇస్మైల్ బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, తెలిపారు. ఇటీవల అంబేద్కర్ స్టేడియంలో జరిగిగన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ బాల బాలికల ఎంపిక పోటీలలో సాత్విక, ఇస్మైల్ అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్టాయి కబడ్డీ పోటీలకు



ఎంపికైన విద్యార్థులను పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్,వినోద్ రావు, వి.యు.మం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు అర్జున్, వేణు, స్వామి అభినందించారు.



## ఆదివరాహ స్వామి హుండీ ఆదాయం రు. 7,61,764

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహ స్వామి దేవాలయ హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించగా ఏడు లక్షల 61 వేల 764 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కాంతరెడ్డి తెలిపారు. ఈ హుండీ ఆదాయం లెక్కింపులో దేవాదాయ శాఖ పరిశీలకులు పి.సత్యనారాయణ, ఆలయ ఈవో కాంతారెడ్డి, కమాన్పూర్ పోలీస్ శాఖ సిబ్బంది, లక్ష్మీనరసింహ సేవ ట్రస్ట్ కార్యదర్శి ప్రేమలత, సభ్యులు, భక్తులు, ఆలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## ఆమ్దాపూర్, చిన్నమావంది గ్రామాలలో బతుకమ్మ సంబురాలు



**బోధన్, సెప్టెంబర్ 25 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం ఆమ్దాపూర్, చిన్న మావంది గ్రామాలలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాలలోని ఆడపడుచులు ఉదయం నుండి వివిధ రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటు చేసి బతుకమ్మ పాటలను పాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణరావు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 25(జనంసాక్షి) :**
జూలపల్లి మండల కేంద్రంలోని శ్రీ రావుల మల్లికార్జున స్వామి ఆలయ మండపంలో మరియు హనుమాన్ దేవాలయంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మ వారిని దర్శించుకున్నారు.వారితో జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్, మాజీ సర్పంచి ధారవేణి నరసింహా యాదవ్. దుర్గామాత కమిటీ మెంబర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రిజర్వేషన్ల అమలు ప్రక్రియ తెలపాలి

### జిల్లా కలెక్టర్ కు బీజేపీ జిల్లా అధ్యక్షుడి వినతి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :**
స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు ప్రక్రియ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ల శాతం, బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన వివరాలు తెలపాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి గురువారం జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను ఏ చట్టం, ఏ నిబంధనల మేరకు అమలు చేస్తున్నారో తెలుపాలన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి ఎంత శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారో తెలుపాలని కోరారు. 2024లో రాష్ట్ర వ్యాప్తంగా డెడికేషన్ కమిషన్ ద్వారా వెనుకబడిన తరగతుల (బీసీ) కులగణన చేశారని అన్నారు. ఈ కులగణన నివేదిక ఆధారంగా బీసీలకు ఎంత శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల కేటాయింపునకు సంబంధించిన పూర్తి వివరాలను తెలపాలని అయన కోరారు.

## ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణకి మంత్రి అడ్లూరి లక్ష్మణ్,అధికారులతో ముఖాముఖీ లో పాల్గొనాలి

**మెట్ పల్లి, సెప్టెంబర్ 25,(జనంసాక్షి)**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని ఏకైక పరిశ్రమ అయిన ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కోసం వస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అధికారులు ఇండస్ట్రియల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ,అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రటరీ,జగిత్యాల జిల్లా కలెక్టర్ వస్తున్న సందర్భంగా మన షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కోసం పాటుపడ్డ ప్రతీ ఒక్క ఉద్యమకారులు, కార్మిక కుటుంబాలు రైతులు వేంపేట్ గ్రామం దగ్గరలో గల ఎస్విఎస్ ఫంక్షన్ హాల్ లో రైతుల తో అధికారుల ముఖాముఖి కార్యక్రమానికి విచ్చేసి మన అభిప్రాయాలు చెప్ప వలసిందిగా కోరుతున్నామని గోరుమంతుల ప్రవీణ్ కుమార్ అన్నారు.ముఖ్యంగా షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కోసం నాతోపాటుకష్టపడ్డ ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు అలాగే శుభాకాంక్షలు తెలియజేస్తూ షుగర్ ఫ్యాక్టరీ రీ ఓపెన్ కావడం వల్ల కేవలం రైతులే కాకుండా, కార్మికులు చుట్టుపక్కల గ్రామాలు అన్నీ రకాలుగా లబ్బి పొందుతారని రేపటి కార్యక్రమానికి వచ్చి అభిప్రాయాలు మాత్రమే చెప్పాలని,అధికారులు అనుకున్నట్టు 10000 ఎకరాలు పైన చెరుకు సాగు విస్తీర్ణం ఉంటుందని ప్రతీ ఒక రైతు ఫ్యాక్టరీ ఓపెన్ కావాలని కోరుకుంటున్నారని తెలియజేయాలి. వచ్చే అధికారులకు మన ఇన్నేళ్ల పోరాట ఉద్దేశ్యం చెప్పాలని ఇందులో రాజకీయ దురుద్దేశాలు లేకుండా ప్రతీ ఒక్కరూ సానుకూలంగా ఫ్యాక్టరీ పునరుద్దరణ మాత్రమే ద్యేయంగా అభిప్రాయాలు చెప్పాలని షుగర్ ఫ్యాక్టరీ పునరోద్దరణ ఉద్యమకారుడు స్థానిక రైతులను రైతు నాయకులను, పార్టీల నాయకులను కోరారు.

## బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

**పిట్లం సెప్టెంబర్, 25 (జనంసాక్షి)**
పిట్లం మండల పరిధిలోని చిన్నకొడప్గల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుడు పిట్లం గంగబోయి,పెద్దకొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి. అతను సొసైటీలో సభ్యత్వం తీసుకున్నందున,గంగబోయి మరణించడంతో అతని భార్య పిట్లం సాయమ్మకు రూ.2లక్షల చెక్కును అందచేసినట్లు సొసైటి చైర్మెన్ నాగిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగాగౌడ్,డైరెక్టర్లు పెంటయ్య,సాయగౌడ్,సెక్రటరీ హన్మండ్లు, నాయకులు మల్లప్ప పటేల్, విఠల్, గంగారెడ్డి, ఇస్మాయిల్, నారగౌడ్, మొగలయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యపై "మోడల్ స్కూల్ విద్యార్థులకు" ఇంటర్న్ షిప్



**సదాశివ నగర్ సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోనీ మోడల్ స్కూల్లో విద్యార్థులు దసరా సెలవుల్లో భాగంగా వృత్తి విద్యపై ఇంటర్ షిప్ కొరకు కామారెడ్డి పట్టణ కేంద్రంలోని హై-టెక్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో, సదాశివనగర్ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు వృత్తి విద్యపై పది రోజులపాటు ఇంటెర్న్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి విద్య నేర్చుకునే విద్యార్థులకు సాధారణ పాఠశాల రోజులతో పాటు సెలవు దినాలలో ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా వారిలో నైపుణ్యత మరింత పెంపొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజారెడ్డి తో పాటు ఒకేషనల్ ట్రైనర్ శ్రీకాంత్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు తాడికల్ విద్యార్థిని ఎంపిక

### హర్షం వ్యక్తము చెసిన మండల విద్యాధికారి

**శంకరపట్నం సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**



ఈనెల14న కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో కబడ్డీ అసోసియేషన్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వాహించిన కబడ్డీ సబ్ జూనియర్స్ బాలికల విభాగంలో సెలక్షన్ ట్రయల్స్ లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడికల్ లో 10వ తరగతి చదువుతున్న బి. అర్చన రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యా యుడు ఆడెపు శ్రీనివాస్ తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఈనెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కాల్ లో జరుగనున్నట్లు తెలియజేశారు. ఈ విద్యార్థి ఎంపికవ్వడం పట్ల పాఠశాల హెచ్ఎమ్,మండల విద్యాధికారి ఎం.లక్ష్మీనారాయణ, పాఠశాల అధ్యాపక బృందం హర్షం వ్యక్తము చేసారు.

# రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25 :** తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. బుధవారం నిజామాబాద్ రెవెన్యూ భవన్ లో ఈ ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర సంఘం నుండి ఎన్నికల అధికారులుగా విచ్చేసిన నారాయణ రెడ్డి, నిరంజన్ రావుల సమక్షంలో జిల్లా శాఖకు ఎన్నికలు నిర్వహించగా, జిల్లాలోని నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, కలెక్టర్ కార్యాలయం డివిజన్ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులు, తహసిల్దార్లు పాల్గొని జిల్లా సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్ని స్థానాలకు ఒక్కోటి చొప్పున మాత్రమే నామినేషన్లు రావడంతో కార్యవర్గం మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అధ్యక్షులుగా ఎల్. రమణ్ కుమార్ డీఏఓ, ఆర్డిఓ కార్యాలయం, నిజామాబాద్), అసోసియేట్ అధ్యక్షులుగా పి.శ్రీనివాస్ రావు (సూపరింటెండెంట్, కలెక్టర్ కార్యాలయం, నిజామాబాద్), ఉపాధ్యక్షులుగా బి.ప్రభు ఏఆర్ఐ, తహసీల్దార్ కార్యాలయం, డిచ్పల్లి), వై.వి. శశిభూషణ్ (తహసీల్దార్, సాలూర), ఎం. శైలజ (నాయబ్ తహసీల్దార్, తహసీల్ కార్యాలయం, ఇందల్వాయి), పి. వినయ్ సాగర్ (నాయబ్ తహసీల్దార్, తహసీల్ కార్యాలయం, నిజామాబాద్ రూరల్), ప్రధాన కార్యదర్శిగా బి. ప్రశాంత్ కుమార్ (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కలెక్టర్ కార్యాలయం, నిజామాబాద్), ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా డి.వసంత్ రావు (నాయబ్ తహసీల్దార్, ముప్కాల్), బి. భరద్వాజ్ (జూనియర్ అసిస్టెంట్, కలెక్టర్ కార్యాలయం, నిజామాబాద్), సంయుక్త కార్యదర్శులుగా బి.రాజశేఖర్ (నాయబ్ తహసీల్దార్, ఆర్డిఓ కార్యాలయం, నిజామాబాద్), ఎస్.సవిత (సీనియర్ అసిస్టెంట్, కలెక్టర్ కార్యాలయం, నిజామాబాద్), ఎస్. రాము (రికార్డు అసిస్టెంట్, కలెక్టర్ కార్యాలయం, నిజామాబాద్), డి.శ్రవణ్ కుమార్ (తహసీల్దార్, రెంజల్), కె.గంగరాజం (ఎం ఆర్ఐ, తహసీల్దార్ కార్యాలయం, సిరికొండ), క్రీడా %ు% సాంస్కృతిక కార్యదర్శిగా ఎన్. విజయరామ రాజు (జూనియర్ అసిస్టెంట్, తహసీల్ కార్యాలయం, నిజామాబాద్ సౌత్), కోశాధికారిగా బి. విజయకాంత్ రావు (తహసీల్దార్, నిజామాబాద్ నార్త్), ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పి. విజయేందర్ రెడ్డి (సీనియర్ అసిస్టెంట్, కలెక్టర్ కార్యాలయం, నిజామాబాద్),
పి. సంతోష్ కుమార్ (సీనియర్ అసిస్టెంట్, సబ్ కలెక్టర్ కార్యాలయం, ఆర్మూర్),
ఎన్. ప్రభాకర్ (ఎంఆర్ఐ, తహసీల్ కార్యాలయం, నిజామాబాద్ నార్త్),
నాగేశ్వర్ రావు (ఎంఆర్ఐ, తహసీల్దార్ కార్యాలయం, నిజామాబాద్ సౌత్),
పి. శైలజ (జూనియర్ అసిస్టెంట్, తహసీల్ కార్యాలయం, నిజామాబాద్ సౌత్), ఎన్.వి. కృష్ణ చైతన్య (టైపిస్ట్, కలెక్టర్ కార్యాలయం, నిజామాబాద్), సందీప్ (సీనియర్ అసిస్టెంట్, కలెక్టర్ కార్యాలయం, నిజామాబాద్), రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పి. వెంకట రమణ (తహసీల్దార్, నవిపేట్), ఎం. దత్తాద్రి (తహసీల్దార్, ఎడపల్లి), ఎ. శ్రీధర్ (డీఏఓ), సబ్ కలెక్టర్ కార్యాలయం, ఆర్మూర్ లు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ కార్యవర్గం 2025%-%2028 కాల పరిమితి కోసం ఎన్నుకోబడిందని తెలిపారు. కాగా, జిల్లాలో రెవెన్యూ సిబ్బంది సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తెలిపారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను ప్రకటించారు.

## వరల్డ్ బ్యాంక్ నుండి 100 కోట్ల విపత్తు సహాయ నిధులు కోరిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**నాగిరెడ్డిపేట్ సెప్టెంబర్ 25 జనంసాక్షి** గత 100 సంవత్సరాలో ఎన్నడూలేని విధంగా ఇటీవల ఎల్లారెడ్డి నియోజకవర్గం లో కురిసిన భారీవర్షాలు మరియు వరదలు ప్రజల జీవనాన్ని పూర్తిగా దెబ్బతీశాయి. అనేక గ్రామాలు ముంపుకు గురై పంటలు నాశనంకాగా, వందలాది ఇళ్లు కూలి పోయాయి. రహదారులు ధ్వంసమై గ్రామాల మధ్య రవాణా సౌకర్యం దెబ్బతింది. తాగునీటి వనరులు చెడిపోయి, విద్యాసంస్థలు కూడా నష్టపోయాయి.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వరల్డ్ బ్యాంక్ గ్లోబల్ ఫెసిలిటీ ఫర్ డిజాస్టర్ రిడక్షన్ అండ్ రికవరీకు విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గ పునరావాసం, పునర్నిర్మాణం, మరియు భవిష్యత్ విపత్తులకు సన్నద్ధత కోసం కనీసం ?100 కోట్ల విపత్తు సహాయ నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కోరారు.ఈ నిధులను కింది రంగాల పునరుద్ధరణకు వినియోగించాలనే ప్రతిపాదనను ఎమ్మెల్యే సమర్పించారు. రైతులు వరదల కారణంగా నష్టపోయిన పంటలకు తక్షణ సహాయం అందించడం. గృహాలు కూలిపోయిన, ధ్వంసమైన ఇళ్ల పునర్నిర్మాణం, ముఖ్యంగా పేద మరియు బలహీన వర్గాలకు సహాయం.తాగునీటి వనరులు పబ్లిక్ వాటర్ ట్యాంకులు, పైపులైన్ వ్యవస్థ పునరుద్ధరణ,శుద్ధి చేసిన నీటి అందుబాటు. విద్యా రంగం వరదలతో దెబ్బతిన్న పాఠశాలలు మరమ్మత్తు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పన.రోడ్లు మరియు మౌలిక వసతులు దెబ్బతిన్న రహదారుల పునర్నిర్మాణం, గ్రామాల మధ్య రవాణా సౌకర్యం పునరుద్ధరణ.ప్రజల జీవితాలను తిరిగి సాధారణ స్థితికి తీసుకువచ్చే క్రమంలో, అలాగే దీర్ఘకాలిక రక్షణ చర్యల కోసం ఈ సహాయం అత్యవసరమని ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పష్టం చేశారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు వరల్డ్ బ్యాంక్‌ను కోరుతూ ఎల్లారెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్న ఈ తీవ్రమైన విపత్తు పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తక్షణ సహాయం అందించాలని ఈ నిధుల ద్వారా పునరావాసంమాత్రమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను ఎదుర్కొనే స్థిరమైన వసతులను నిర్మించే అవకాశం కలుగుతుందనన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్, ఎలక్టోరల్ టేబుల్ మ్యాపింగ్ పూర్తి చేయాలని అన్నారు. నిర్దిష్ట గడువు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా, భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులన్ని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా మాడ్యూల్స్ లో వచ్చిన దరఖాస్తులకు, సాదాబైనామా అర్జీలకు సంబంధించి ఇప్పటికే నోటీసులు జారీ చేసిన దృష్ట్యా, రెవెన్యూ రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో పక్కాగా విచారణ జరిపి దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.ఇ

## సెప్టెంబర్ 26న జూనియర్ కళాశాలలో మెగా తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం

### - జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన



**పెద్దపల్లి,సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** సెప్టెంబర్ 26న జూనియర్ కళాశాలలో మెగా తల్లిదండ్రుల - అధ్యాపకుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకుల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26న ఒకేసారి తల్లిదండ్రుల - అధ్యాపకుల పరస్పర సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతి క్రమశిక్షణ హాజరు సమగ్ర అభివృద్ధిపై చర్చలు జరుగనున్నాయని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు అధ్యాపకులు సహకారం అత్యంత కీలకమని, ఈ సమావేశాల ద్వారా విద్యా ప్రమాణాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు.తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశానికి తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికల ద్వారా ఆహ్వానించామని, తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరై విద్యార్థులు అభ్యున్నతికి సహకారం అందించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పండిత్ దీన దయాల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి మండలంలోని పెద్దాపూర్ లో పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సంద ర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఈ మహా నాయకుడు స్వయంసేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. ఈ కార్యక్రమంలో కంకణాల జ్యోతిబసు,తీగల అశోక్ గౌడ్, సంకెల్ల నరసయ్య, కొక్కుల భద్రయ్య ,ఆషాడం వెంకటేష్, జక్కని ఉమేష్,గూడూరి నరేష్,వి కనక శేఖర్ ,వి సురేష్, గజ్జల భూమయ్య, పోతుగంటి సంపత్ ,సందేవేణి మహేష్,పెసరు మల్లయ్య, గంగరాజు,చెరుకు శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# క్రిభ్కో సమావేశంలో పాల్గొన్న చైర్మన్




**చొప్పదండి, సెప్టెంబర్ 25( జనం సాక్షి):**
న్యూఢిల్లీలో జరిగిన క్రిభ్ కో సర్వసభ్య సమావేశంలో చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరపున అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి హాజరైనారు. ఈ సర్వసభ్య సమావేశంలో క్రిభ్ కో నూతన చైర్మన్ గా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ కు చెందిన వల్లభనేని సుధాకర్ చౌదరి కి సంఘ అధ్యక్షులు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకి శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ జిల్లా రైతులు యూరియా కొరత వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కరీంనగర్ జిల్లాకు ప్రత్యేకంగా యూరియా కేటాయించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి యూరియా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాఫ్స్ కాప్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు , పోరండ్ల సొసైటీ చైర్మన్ స్వామి రెడ్డి , అల్మాస్పూర్ సొసైటీ అధ్యక్షులు ముచ్చిడి మోహన్ రెడ్డి , కల్లెడ సొసైటీ అధ్యక్షులు సందీప్ రావు పాల్గొన్నారు.

## మోడీ భరోసా భాగంగా ఉజ్వల పథకాన్ని

# సద్వినియోగం చేసుకోండి..

### మండల ప్రధాన కార్యదర్శి.. మల్లేష్ యాదవ్..



**గంభీరావుపేట సెప్టెంబర్ 25 జనంసాక్షి :**
గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ,,మాట్లాడుతూ కొత్తగా పెళ్లయినటువంటి బతుకమ్మ పండుగ సందర్భంగా మా ఇంటి మహాలక్ష్మి , మోదీ భరోసా లో భాగంగా ఉజ్వల పథకం కింద మహిళలకు వంటగది పొగ నుండి విముక్తి కల్పించే లా కొత్తగా దేశవ్యాప్తంగా 25 లక్షల గ్యాస్ కలెక్షన్లు ఉచితంగా అందించే ఉజ్వల పథకంలో భాగంగా ఆడపడుచులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు, దీనికి కావలసినవి ఆధార్ కార్డు జిరాక్సు, రేషన్ కార్డు, రెండు ఫోటోలతో హెచ్.పీ గ్యాస్ ఆఫీసులో సంప్రదించగలరని తెలిపారు, ఈ అవకాశాన్ని మహిళా ఆడపడుచులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# మంథని కోర్టు లో బతుకమ్మ సంబరాలు

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని కోర్టు ఆవరణలో గురువారం మద్యాహ్నం బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వి.భవాని,కోర్టుల సిబంది,మహిళా న్యాయవాదులు జి.శ్రీ లక్ష్మి, బండ మాధురి, తో పాటు బార్ అసోసియేషన్ ఉపాద్యక్షులు కే.రఘోత్తం రెడ్డి,ప్రధాన కార్యదర్శి యం. సహేందర్ రెడ్డి, గ్రంథాలయ కార్యదర్శి కటుకం శరీనివాస్,ఏజీపి బి ఆంజనేయులు,సదన్ కుమార్, శశి భూషణ్ కాచె,మంథని శ్రీనివాస్, వ్యాస్ కుమార్ లు పాల్గొన్నారు.



# పోషణ మాస ఉత్సవాలు!

**రాయికల్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**
రాయికల్ మండలంలోని రాయికల్ మున్సిపల్ పట్టణంలోని రాయికల్ మినీ అంగనవాడి సెంటర్ నందు పోషణ మాసము నిర్వహించడం జరిగినది. నెలరోజుల లో చేయవలసిన షెడ్యూలు ప్రకారంగా ఈరోజు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేలా అవగాహన సమావేశాలు నిర్వహించడం.

పై అవగాహన మీటింగ్ ఏర్పాటు చేయడము మరియు ప్రదర్శనలో భాగంగా ఆకుకూరలు కూరగాయలు చిరుధాన్యములు పప్పులు పండ్లు పాలు పెరుగు బెల్లంతో చేసిన పదార్థములపై అవగాహన కల్పించడం జరిగింది మరియు ప్రతిజ్ఞ చేయించడము జరిగినది. ఈ కార్యక్రమమునకు కిశోర బాలికలు గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లులు పిల్లలు ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, ఏఎన్ఎం విజయలక్ష్మి ఫాతిమా ఆశ కార్యకర్తలు అంగన్వాడి టీచర్ మరియు అంగన్వాడి హెల్పర్స్ పాల్గొన్నారు.

# రైతుల కోసమే సహకార సంఘాల సేవలు చైర్మన్ రాజేందర్ రెడ్డి



**ముస్తాబాద్ సెప్టెంబర్ 25( జనం సాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని ముస్తాబాద్ సహకార సంఘం బాడీ మీటింగు నిర్వహించిన సహకార సంఘం చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సహకార సంఘం నుండి తీసుకున్నటువంటి రుణాలను సకాలంలో అందించి సంస్థకు సహకరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పి బాలెల్ళు, అరుట్ల భాగ్యమ్మ, మిరుదొడ్డి దేవేందర్, గాడ్చర్ల రామచంద్రం, యారపు భూమయ్య, ఏళ్ల గిరి, సి ఓ భార్గవ్, సిబ్బంది పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

గంభీరావుపేట సెప్టెంబరు 25 (జనం సాక్షి ):
కేంద్ర రాష్ట్ర జిల్లా పార్టీ ఆదేశాల మేరకు గురువారం రోజు భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ అధ్యక్షులు కోడె రమేశ్ అధ్యక్షతన పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలతో ఘన నివాళులు అర్పించడం జరిగిందిఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని, ఆయన జీవితం మరియు వారసత్వాన్ని గుర్తు చేసుకోవడానికి అంత్యోదయ దివస్ జరుపుకుంటాం.పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుంది. తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, నాగరాజు గౌడ్, సర్వోత్తమ్, డాక్టర్ సత్యనారాయణ కో కన్వీనర్ శ్రీనివాస్ చారి దేవేందర్ యాదవ్, శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కాంగ్రేస్ నాయకుడి సస్పెన్షన్ ఎత్తివేత..

**ముత్తారం సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**
గత కొన్ని రోజులుగా కాంగ్రేస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారనే ఉద్దేశంతో సస్పెండ్‌కు గురైన ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు అనవేన తిరుపతి సస్పెన్షన్ ను ఎత్తివేశారు.తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును కలసి సస్పెన్షన్ వేటుపై గల వివరాలపై వివరణ ఇవ్వడంతో మంత్రి ఆదేశాలనుసారం గురువారం తిరుపతి సస్పెన్షన్ రద్దు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):**
హుజురాబాద్ నియోజక వర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పోరాటం చేసి గురువారం జమ్మికుంట పట్టణంకు రూ.15 కోట్లు హుజురాబాద్ పట్టణంకు రూ.15 కోట్లు రూపాయలు తీసుకు వచ్చిన సందర్భంగా జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్థానిక గాంధీ చౌరస్తాలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పొనగంటి సంపత్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజక వర్గ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, నాయకులు మద్ది సంపత్, భోగం వెంకటేష్, రామడుగు రవీందర్ రావు, వార్డు అధ్యక్షులు పొనగంటి సందీప్, పనికారి రమేష్, డీలర్ మొగిలి, మంద రాజేష్, ఎల్కపల్లి రాజేష్, ఎండి సలీం, నాయకులు పొనగంటి సతీష్,పర్లపల్లి రమేష్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలను గురువారము వేములవాడ అర్బన్ మండలం బాజాప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త,రాజకీయ నాయకులు,భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన నాయకుడన్నారు.నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడని కొనియాడారు.ఈకార్యక్రమంలో మండల జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గంట మహేష్, అధికార ప్రతినిధి కర్రె పవన్, నాయకులు సంజీవరెడ్డి ,గుండెకర్ల లక్ష్మణ్,ఎర్రం రమేష్, చింతకుంట నరసయ్య, బొల్లు తిరుపతి యాదవ్, వేముల నాగరాజ్, ఎర్నాల రమేష్ పాల్గొన్నారు.






# ప్రభుత్వంతో పోరాడుతా..
# ఆర్మూర్‌కు నిధులు తెస్తా

## ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం...

- నిరుపేదలకు విద్యా వైద్యం, ఉపాధి అందాలన్నదే ఎజెండా
- దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలపైనే ప్రత్యేక దృష్టి
- ఆర్మూర్‌లో డ్రగ్స్, గంజాయి మహమ్మారిని తరిమికొట్టాలి
- కులాలవారీగా విడిపోకుండా అందరం కలిసుందాం..
- స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతరం తరలిరావాలి
- 'జనంసాక్షి'తో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చిట్‌చాట్



**విజయదశమి సందర్భంగా..**

అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే. దేవి నవరాత్రులను ఘనంగా పూజించుకొని రానున్న విజయదశమి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరుతున్నా. ప్రజలందరూ కులాలవారీగా విడిపోకుండా, కలిసిమెలిసి హిందువులందరూ ఐక్యంగా ఉండాలి. ప్రజలను,యువతను పట్టిపీడిస్తున్న లంచగొండులను, తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

***"గత పదేండ్లుగా అవినీతి, అహంకార, దొరల పాలనను ప్రజలు చవి చూసారని, రెండేళ్లు కావొస్తున్న అవినీతి, అబద్ధపు పాలనను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని, నాణేనికి బొమ్మ బొరుసులుగా రెండు ప్రభుత్వాలను ప్రజలు అంచనా వేస్తున్నారని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. విప్లవాత్మక నిర్ణయాలతో ప్రధాని మంత్రి మోడీ అవినీతి లేని నాయకత్వాన్ని తెలంగాణలో ప్రజలే కోరుకుంటున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ఘంటాపథంగా దీమా వ్యక్తంచేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి కృషిచేస్తున్న తీరుతెన్నులపై ప్రతిపక్ష బీజేపీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డితో జనంసాక్షి మాటామంతి..!***

***ఆర్మూర్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)***

**జనంసాక్షి : గత ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చిన పెండింగ్ పనులు నియోజకవర్గంలో పూర్తయ్యాయా?**

**ఎమ్మెల్యే :** గత ప్రభుత్వం ప్రజలను మభ్య పెట్టేందుకు గ్రామాల్లో కుల సంఘ భవనాలకు ఐదు లక్షల నిధులు ప్రొసీడింగ్ కాపీలు లేకుండా జరిగాయి. ప్రభుత్వం మారడంతో అవి పూర్తిగా రద్దయ్యాయి. ప్రొసీడింగ్ కాపీలతో పనులు జరిగి ఉంటే సగంలో ఆగిన పనులకు నిధులు సమకూరేవి. తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రితో మాట్లాడి ఒప్పించి మచ్చర్ల, కంఠం,గుంజలి ఎత్తిపోత పథకాలకు రూ.175 కోట్లు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.



**జనంసాక్షి : నియోజకవర్గంలో ఉన్న దీర్ఘకాలిక ప్రజల సమస్యలు ఏంటి?**

**ఎమ్మెల్యే :** నిరక్షరాస్యత, గల్ఫ్ బాట, భూములు లేని నిరుపేదలు ఉండడంతో ఉపాధి లేక పెరిగిన నిరుద్యోగం వంటి దీర్ఘకాలిక సమస్య ఉంది. దీని పరిష్కారం దిశగా సహజ వనరులైన గాదేపల్లి బ్యాక్ వాటర్ ప్రాంతంలో ఎకో టూరిజంలో అభివృద్ధి సాధించాలనుకుంటున్నాం. దీంతో క్యాన్సర్ బారిన పడకుండా బీడీ కార్మికులు, ఉపాధి లేకుండా ఉన్న కొన్ని గ్రామాల ప్రజలకు పరిష్కారం చూపవచ్చు. ఎకో టూరిజంలో భాగంగా రూ.2 కోట్లు తెచ్చాం. ఇంకా 30 కోట్లు ఖర్చు పెడితే ఆర్మూర్ ప్రాంతానికి వచ్చే విహార యాత్రికులతో 20 గ్రామాలలో నిరుద్యోగ సమస్య కొంత మేరకు తగ్గుతుంది.





**జనంసాక్షి : ఎమ్మెల్యేగా కొనసాగుతున్న కాలంలో మీరు సాధించాలనుకున్న లక్ష్యం ఏమిటి.?**

**ఎమ్మెల్యే :** రాజకీయంలోకి రావడమే ప్రజలకు సేవ చేయాలని, అందులో ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి నిరుపేదలకు అందాలన్నదే చివరి ఎజెండా. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. రోడ్లకు సంబంధించి పిప్రి నుండి దేగాం వయా మంథని 17 కోట్లు, ఆలూరు నుండి డికంపల్లి వయా కల్లెడ 8.5 కోట్లు, తల్వేద రోడ్ 7 కోట్లు నిధులు మంజూరు చేయించాం. ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రెండు సంవత్సరాల దగ్గర పడుతున్న తరుణంలో గ్రామాలలో వైద్యం మరింత దగ్గరగా చేరాలని ప్రైమరీ హెల్త్ సెంటర్లు,కమ్యూనిటీ సెంటర్లు, సబ్ సెంటర్లు నియోజకవర్గానికి తీసుకువచ్చాను. విద్యకు సంబంధించి నియోజకవర్గంలో పేద విద్యార్థులకు వసతి గృహాల సంఖ్యను నియోజకవర్గంలో పెంచాం. తెలంగాణ రాష్ట్రంలో యావత్ గల్ఫ్ కార్మికుల పక్షాన అసెంబ్లీలో ప్రస్తావించి ప్రత్యేక జీవో తో గల్ఫ్ కార్మికులు మరణిస్తే వారి కుటుంబానికి ఐదు లక్షల భరోసాను అందేలా చేశాను. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి. ప్రతిపక్ష ఎమ్మెల్యే హోదాలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఆర్మూర్ నియోజకవర్గానికి రూ.200 కోట్ల నిధులతో తీసుకొచ్చాం. దీనికి సంబంధించి పనులు కూడా అతి త్వరలో ప్రారంభమవుతుంది.

**జనంసాక్షి : స్థానికంగా ప్రజల నుండి అధిక సంఖ్యలో వచ్చిన ఫిర్యాదులు,వాటి పరిష్కార మార్గాలు?**

**ఎమ్మెల్యే :** నియోజకవర్గంలో ప్రధానంగా రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్లు ప్రజల నుండి వచ్చిన ప్రధాన సమస్యలుగా తెలిసింది. ఆర్మూర్ నియోజకవర్గంలో రేషన్ కార్డుల సంఖ్య లబ్ధిదారులకు గణనీయంగా పెరిగింది. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లలో రాష్ట్ర ప్రభుత్వ వాటా తో పాటు, కేంద్ర ప్రభుత్వ వాటా ఉంది. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి రూ.1004 కోట్ల ఎస్‌జిపి నిధులు ఏలా తీసుకున్నారో, అదే సమాన వాటా అన్ని నియోజకవర్గాలకు అందాలి. కానీ మన నియోజకవర్గానికి రూ 90 లక్షలు మాత్రమే అందాయి. నా నియోజకవర్గమే మాకు ముఖ్యంగా పనిచేస్తానని, ప్రజల సంక్షేమం కోసం పోరాడైన నిధులతో అభివృద్ధి చేస్తాను.



**జనంసాక్షి : నియోజకవర్గంలో ఎదురవుతున్న అవినీతి అడ్డంకులు ఏవి ?**

**ఎమ్మెల్యే :** ముఖ్యమంత్రిని, ప్రజలచే ఏర్పడిన ప్రభుత్వాన్ని ప్రజా ప్రతినిధులు గౌరవిస్తున్నా.. అధికార పార్టీ మాత్రం నియోజకవర్గాల్లో ఇంచార్జీ వ్యవస్థను పెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంది. ప్రజలను సమన్వయం చేస్తూ, ప్రజల సమస్యలను తీర్చాల్సిన అధికారులు కొందరు వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. అవినీతి భావజాలం లేని అధికారులు ఉంటేనే సమాజం బాగుపడుతుంది.

**జనంసాక్షి : స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపులు మీ పాత్ర ఎలా ఉంటుంది ?**

**ఎమ్మెల్యే :** స్థానిక ప్రజలతో సత్సంబంధాలు ఉండి, ప్రజలకు సేవ చేయగలిగి, ప్రజలతో మమేకమైన అభ్యర్థి వ్యక్తిత్వమే ప్రధానంగా గెలుపును నిర్ణయిస్తుంది. డబ్బుతో సంబంధం లేకుండా, యువతరం ముందుకు రావాలి. నియోజకవర్గంలో మెజారిటీ స్థానాలు బిజెపి పార్టీ గెలిచే అవకాశం ఉంది.